కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
శనివారం 25 జనవరి 2025 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# అక్రమాలకు చెల్లుచీటీ...




## ప్రజా బంధువు ఎంపీ రవన్నకు బర్త్ డే శుభాకాంక్షల వెల్లువ..

లోపలి పేజీలో..



- లాభాల బాటలో డీసీసీబీ మేటి...
- డిసిసిబి చైర్మన్ దొండపాటి
- బంగారు రుణాల్లో తెలంగాణలో అగ్రగామి...
- రూ. 3,000 కోట్ల టర్నోవర్ కు చేరిన బ్యాంకు లావాదేవీలు
- ఇక గడపగడపకు సహకార వ్యవస్థ
- మంత్రి తుమ్మల సహకారంతో మరింత అభివృద్ధి
- అవినీతి, అక్రమాలకు తావులేకుండా పరిపాలన
- విలేకరుల సమావేశంలో డీసీసీబీ చైర్మన్, సిఈఓ



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

అవినీతి అక్రమాలకు చెల్లు చీటీ... రైతుల సంక్షేమమే ధ్యేయంగా లాభాల బాటలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మేటి అని నిరూపించుకుంటూ డిసిసీబి బ్యాంక్ రైతుల సేవలో ముందు వరుసలో ఉందని డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు స్పష్టం చేశారు. రైతుల సంక్షేమం కోసం అనేక విధాలుగా బ్యాంక్ కృషి చేస్తుందన్నారు. ఫలితంగా జిల్లా కేంద్ర సహకార బ్యాంకు లాభాల బాటలో వయనిస్తుందని మిగతా 2లో..

## ఉద్యోగులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

- టీజీఓ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణలో మంత్రి తుమ్మల





# అక్రమాలకు చెల్లుచీటి...

(మొదటిపేజీ తరువాయి..)

ఈ సంవత్సరం ఇప్పటి వరకు లావాదేవీలు మూడువేల కోట్ల టర్నోవర్ మార్క్ దాటిందని, మార్చినాటికి ఇంకా పెరిగే అవకాశం ఉందని బ్యాంక్ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు అన్నారు. బంగారు రుణాలు విషయంలో రాష్ట్రంలోనే ఖమ్మం డిసిసిబి ప్రథమ స్థానంలో నిలిచిందని, ఇతర డిపాజిట్లు అడ్వాన్సులు అంశాల్లో కూడా గణనీయమైన వృద్ధిని నమోదు చేసుకున్నామని ఆయన పేర్కొన్నారు. గురువారం డిసిసిబిలో ఖమ్మం కార్యాలయంలో జరిగిన విలేక రుల సమావేశంలో డిసిసిబి ముఖ్య కార్యనిర్వహ ణాధికారి వెంకట ఆదిత్య తో కలిసి మాట్లాడారు. డిపాజిట్ల సేకరణలో వాణిజ్య బ్యాంకుల కంటే అనేక రెట్లు అధిక వృద్ధిని సాధించామని ఆయన అన్నారు. గత సంవత్సరం అడ్వాన్సులు రూ.1840 కోట్లు కాగా ఈ సంవత్సరం రూ.2134 కోట్లకు చేరిందని అన్నారు. దీంతో బంగారు రుణాలు విషయంలో రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో నిలిచామన్నారు. జిల్లాలో ప్రస్తుతానికి డిసిసిబి బ్రాంచ్ లు 50 ఉండగా రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషితో మరో నాలుగు బ్రాంచ్ లు మంజూరయ్యాయని అన్నారు. ఇదివరకే మూడు బ్రాంచులు మంజూరు కాగా తాజాగా అడసర్ల పాడు బ్రాంచ్ కొత్తగా మంజూరు అయిందని ఆయన చెప్పారు. నేలకొండపల్లి మండలం చెరువు మాదారంలో ఒక బ్రాంచ్, ఖమ్మం రూరల్ మండలంలోని కరుణగిరి, వేంసూరు మండలంలో కందుకూరు, అదే మండలంలోని అడసర్లపాడు గ్రామాల్లో



నూతన బ్రాంచ్ లు త్వరలోనే ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. సొసైటీల పని విధానంలో మార్పులు.... డిసిసిబి బ్యాంకు నుంచి పాల డైరీ ప్రాసెస్ యూనిట్లకు రుణాలు ఇచ్చేందుకు అనుమతి లభించిందని, అయితే ఆ యూనిట్లకు రుణాలు మంజూరు చేసే అంశంలో సొసైటీలు కీలకంగా వ్యవహరిస్తాయని అన్నారు. నేరుగా సొసైటీలే ఆ సొసైటీలోని సభ్యులను భాగస్వాము లను చేసి ఆ డైరులను నిర్వహించే విధంగా మార్గదర్శకాలు రూపొందించినట్లు తెలిపారు. సొసైటీల పరిధిలో రైతులకు మేలు జరిగే విధం గా సొసైటీ సభ్యులుగా ఉన్న ఆ రైతులందరినీ భాగస్వామ్యం చేస్తూ డైరీ తో పాటు పలు పంటలకు సంబంధించిన ప్రాసెసింగ్ యూనిట్ల ను కూడా మంజూరు చేసి రైతులకు లాభాలు పంచే విధంగా చర్యలు తీసుకోబోతున్నామని ఆయన అన్నారు. అదేవిధంగా సొసైటీలో ఎటువంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా చేసేందుకు ప్రత్యేక మోనిటరింగ్ సెల్ ఏర్పాటు చేస్తున్నట్లు దొండపాటి తెలిపారు. సహకార వ్యవస్థ మరింత విస్తరించి గడపగడపకు చేరే విధంగా సరికొత్త విధానాలను రూపొందిస్తున్నట్లు ఆయన తెలిపారు. నూతన సంస్కరణలో భాగంగా కౌలు రైతులకు కూడా ఆ సొసైటీ చైర్మన్, గ్రామ సర్పంచ్ గ్యారంటీతో రుణాలు ఇవ్వబోతున్నట్లు ఆయన చెప్పారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎప్పటికప్పుడు తమను వెన్నుతట్టుతూ, అప్రమత్తం చేస్తూ బ్యాంకు పురాభివృద్ధికి తగిన సూచనలు చేస్తూ తమను నడిపిస్తున్నారని అన్నారు. ఆయన సంపూర్ణ సహకారం వల్లే మంచి ప్రగతి సాధించగలిగామని ఆయన తెలిపారు. 77 వేల 750 మంది రైతులకు రుణమాఫీ జరిగింది. జిల్లా కేంద్ర సహకార బ్యాంకు పరిధిలో మొత్తం 92,000 మంది రుణమాఫీకి అర్హులు ఉన్నారని ప్రతిపాదనలు పంపగా అందులో 77, 750 మంది రైతులుకు రుణమాఫీ జరిగిందన్నారు. తమ బ్యాంకు పరిధిలో రైతులు ఇన్సూరెన్స్ కోసం ప్రీమియం ఒక్కొక్కరికి 14 రూపాయల చొప్పున 1.20 లక్షల మంది రైతులకు ప్రీమియం చెల్లించామన్నారు. గతంలో ఇన్సూరెన్స్ ప్రీమియం 19 రూపాయలు ఉండగా, దాన్ని 14 రూపాయలకు తగ్గించే విధంగా కృషి జరిగిందన్నారు. డిసిసిబి సీఈఓ వెంకట ఆదిత్య మాట్లాడుతూ... రైతులు రుణాలు చెల్లించే విషయంలో పూర్తిగా సహకరిస్తున్నారని, రుణాలు సరిగా చెల్లించకుంటే సిబిల్ స్కోర్ తగ్గుతుందనే ఉద్దేశంతో అందరూ సహకరిస్తున్నారని పేర్కొన్నారు. దొండపాటి మాట్లాడుతూ బ్యాంకు పురోభివృద్ధికి కృషి చేస్తున్న సిబ్బందికి రైతులకి ప్రధానంగా వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోవు కాలంలో రైతులకు మరిన్ని సేవలు అందిస్తామని తెలిపారు.

## అధినేతల ఆశీస్సులు మెండుగా

- ఎంపీ వద్దిరాజుకు కేసీఆర్ కుటుంబం అభినందనలు







హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆశీస్సులు అందుకు న్నారు. ఎంపీ రవిచంద్ర తన జన్మదినాన్ని పురస్కరించుకుని ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో కేసీఆర్ ని శుక్రవారం సాయంత్రం కలిసి పుష్పగుచ్ఛమిచ్చారు. ఈ సందర్భంగా కేసీఆర్ ఎంపీ వద్దిరాజుకు శాలువా కప్పి జన్మదిన శుభాకాం క్షలు తెలిపారు, ఆశీస్సులు అందజేశారు. అనంతరం బీఆర్ఎస్ యువనాయకుడు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, కేసీఆర్ తనయ కవితమ్మ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

## ఎంపీ వద్దిరాజుకు శుభాకాంక్షలు



హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం ఉదయం పలువురు ప్రముఖులు కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. గ్రీన్ ఇండియా ఛాలెంజ్ సహ వ్యవస్థాపకుడు రాఘవ, ప్రతినిధి సతీష్,కేసముద్రం సింగిల్ విండో చైర్మన్ మర్రి రంగారావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దుర్గేష్, సీనియర్ జర్నలిస్ట్ రాజమల్లు,మున్నూరుకాపు సంఘం రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు బండి పద్మ, నాయకురాలు శైలజ,యూత్ లీడర్ బండి భరత్,కేసముద్రం పద్మశాలి ప్రముఖులు దాసరి శ్రీనివాస్, కుమారస్వామి, కిరణ్, శ్రీకాంత్, ప్రకాష్,సాంబయ్య, రాపోలు కుమార్,సమ్మయ్య,రాజు, మీద కుమార్ తదితరులు ఎంపీ రవిచంద్రను కలిసి పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు విస్మమైంది



కారేపల్లి కెరటం న్యూస్ ప్రతినిధి,

కారేపల్లి శుక్రవారం,రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల మంజూరీలో నిజమైన లబ్ధిదారులకు అందించాలి. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా సంక్షేమ పథకాల అమలు కార్యక్రమంలో అర్హులకు మాత్రమే ఇవ్వాలని, వీటి మంజూరులో ఎటువంటి రాజకీయ జోక్యం ఉండరాదని బి ఆర్. ఎస్ పార్టీ జిల్లా మైనార్టీ నాయకుడు షేక్ గౌసుద్దీన్ డిమాండ్ చేశారు. శు క్రవారంనాడు కారేపల్లి లో పత్రికా ప్రకటన విడుదల చేసిన . ఈ సందర్భంగా, వారు మాట్లాడుతూ, పేదలు, అతినిరుపేదలైన ప్రజలకు నివాసం ఉండుటకు ఇండ్లులేక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అటువంటి వారికి సహాయం చేస్తామని ఎన్నికల కంటే ముందు కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి వాగ్దానం చేసి, అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలను అమలు చేయడంలో విధి విధానాలను పాటించడం లేదని ఫలితంగా అర్హులకు అన్యాయం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పథకాలను అధికార పార్టీ నాయకులు కార్యకర్తలు తమకు దగ్గరగా ఉన్న బంధు వర్గాలకు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మంజూరు చేసే విధంగా పైరవీలు చేస్తున్నారని నిజమైన లబ్ధిదారులకు పథకాలు అందటం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజా పాలనలో దరఖాస్తులు స్వీకరించిన తర్వాత,వాటి ప్రకారంగా లబ్ధిదారులను ఎంపిక చేసి పథకాలను అర్హులకు చెందే విధంగా అధికారులు పర్యవేక్షణ చేయాలని వారు డిమాండ్ చేశారు. సంబంధం లేని పైరవీకారులు జోక్యం చేసుకొని పథకాలన అర్హులకు చెందకుండ చేయడం సరైనది కాదని, గ్రామ సభలలో అధికారులు కట్టుదిట్టమైన పద్ధతులలో నిర్వహించాలని, పైరవీకారులను గ్రామసభలలోకి రానివ్వకుండా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. అర్హత కలిగిన నిరుపేదలు ఉన్నప్పటికీని, సంక్షేమ పథకాలను అధికారులు ఎంపిక చేయటంలో అవకతవకలు జరిగితే తక్షణమే వాటిని పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఇట్లు, బి ఆర్ ఎస్ జిల్లా మైనార్టీ నాయకుడు షేక్ గౌస్ ఉద్దీన్ డిమాండ్ చేస్తున్నారు.

## మిషన్ భగీరథ మంచి నీరు రెండు పూటలా విడుదల చేయాలి



దుమ్ముగూడెం కెరటం న్యూస్ ప్రతినిధి

దుమ్ముగూడెం గ్రామంలో శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవములు ఫిబ్రవరి 3 నుండి నిర్వహించనుండగా ,మండల నలు మూలల నుండి ఇతర ప్రాంతాలలో ఉన్న బంధువులు దుమ్ము గూడెం గ్రామంలో ప్రతి ఇంటికి జాతర సందర్భం గా రావడం ఆనవాయితీ గా వస్తుంటారని ఈ తరుణంలో గ్రామంలో నీటి అవసరం ఎక్కువగా ఉంటుందని , ఈ జాతర అవసరాన్ని దృష్ట్యా లో ఉంచుకొని ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం రెండు పూటలా భగీరథ మంచి నీరు అందించగలదని దుమ్ము గూడెం గ్రామస్తులు పంచాయతీ సెక్రటరీ కిరణ్ కుమార్ వినతి పత్రం అందజేశారు, వారి ద్వారా భగీరథ అధికారులకు సమాచారం ఇవ్వాలని గ్రామస్తులు కోరినారు, ఈ కార్యక్రమంలో గ్రామస్తుల మాజీ సర్పంచ్ మడి, రాజేష్, హుస్సేన్ అహ్మద్, సారిపల్లి, త్రినాథ్, కర్రి,రవీంద్ర కుమార్, దల్లి,వేణు, బుక్క, బాలాజీ, బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

- **టీజీఓ క్యాలెండర్, డైరీ ఆవిష్కరలో మంత్రి తుమ్మల**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నందు తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా నూతన సంవత్సర డైరీని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మంత్రి  ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ టీజీవో ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులను అభినందించారు. ఇది ప్రజా ప్రభుత్వమని ఉద్యోగులకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ కార్యదర్శి మోదుగు వేలాద్రి అసోసియేట్ ప్రెసిడెంట్ వాసిరెడ్డి శ్రీనివాస్ ట్రెజరర్ కొండపల్లి శేష ప్రసాద్ టీజీఓ స్  హౌజ్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షులు కట్టా కిషోర్ కార్యదర్శి డా. పి.విజయ్ కుమార్ ట్రెజరర్ జి రమేష్ టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాస రావు కార్యదర్శి కొణిదల శ్రీనివాస రావు టీజీవో జిల్లా



ఉపాధ్యక్షులు జి. ఉషశ్రీ, మల్లెల రవీంద్ర ప్రసాద్, శీలం రామ కిషోర్ రెడ్డి, కనపర్తి వెంకటేశ్వర్లు, డాక్టర్ అనంత హరీష్, జి కృష్ణ సంయుక్త కార్యదర్శులు ఎం సతీష్, పి.సుధారాణి, డాక్టర్ బి రాంబాబు, వై మంజుల,  జె. పుష్పరాజ్,  కృష్ణవేణి ఆర్గనైజింగ్ సెక్రటరీస్ డి బాలాజీ, జి భాస్కర్, ఎండీ.జహీరుద్దీన్, కె. విజయలక్ష్మి, ఏం గోపాలకృష్ణ, ఎంఎ గౌస్, పబ్లిసిటీ సెక్రటరీ డి.అరుణ కుమారి బి శారద కల్చరల్ సెక్రెటరీ గుమ్మడి మల్లయ్య లిఆఫీస్ సెక్రటరీ తాజుద్దీన్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ సెక్రెటరీ తమ్మిశెట్టి శ్రీనివాస్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ యం .వెంకటేశ్వర్లు, కె పాటిల్, కరుణశ్రీ, చిరంజీవి జేఏసీ నాయకులు వెటర్నరీ అసిస్టెంట్ సివిల్ సర్జరీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రమేష్ , ప్రిన్సిపాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వాసిరెడ్డి శ్రీనివాస్, తెలంగాణ ఎక్సైజ్ గెజిటెడ్ సంగం జిల్లా అధ్యక్షులు రాజశేఖర్, కృష్ణ, రామ్మూర్తి, కార్యదర్శి నాగేశ్వరరావు, ప్రభుత్వ జూనియర్ కళాశాల లైబ్రరీ సంఘం జిల్లా అధ్యక్షులు నక్క ప్రసాద్ బాబు, ఫణి కుమార్, తెలంగాణ ఇంటర్ విద్య ఫోరం జిల్లా బాధ్యతలు శంకర్, వినయ్, తెలంగాణ వెటర్నరీ అసిస్టెంట్  సర్జన్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు ఉపేందర్, అశోక్, ఎంపీఈవో జిల్లా అధ్యక్షులు సూర్యనారాయణ, తెలంగాణ గెజిటెడ్ కోఆపరేటివ్ యూనియన్ అధ్యక్షులు శ్రీనివాసరావు నాలుగో తరగతి జిల్లా అధ్యక్షులు బిక్కు నాయక్, కార్యదర్శి కంపాటి రమణ, డ్రైవర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, కార్యదర్శి వేణుగోపాలరావు, యుటిఎఫ్ నాయకులు రంజాన్ టీఎన్జీవోస్ జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకన్న, దుర్గాప్రసాద్, జైపాల్, బాలకృష్ణ, లలిత , తాళ్లూరి శ్రీలత, రాధాకృష్ణ , ఆయుష్ ప్రకాష్ వివిధ విభాగాల జిల్లా అధికారులు, గెజిటెడ్ అధికారులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# తెలంగాణా ప్రజలను మరోసారి మోసం చేయబోతున్న కాంగ్రెస్ ప్రభుత్వం



**దుమ్ముగూడెం కెరటం న్యూస్ ప్రతినిధి**

ఎన్నికలలో ఇచ్చిన  6 గ్యారంటీలను అమలు చేయలేని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం  మల్ల గుల్లాలు పడుతూ ప్రజలను ఎలా మభ్య పెట్టాలా అని  అనేక ఆలోచనలు చేస్తూ తాజాగా ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారులు ఎంపిక కోసం గ్రామ సభలంటూ  తెలంగాణ పేద ప్రజలను మరోసారి మోసం చేయడానికి సిద్ధపడిందని  బి ఆర్ ఎస్ ఇది మూడు మండల కమిటీ  ఆరోపించింది. దుమ్ముగూడెం మండల కేంద్రం లక్ష్మీనగరం ఆ పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన ఆ పార్టీ సమావేశంలో ఆ పార్టీ దుమ్ముగూడెం మండల కన్వీనర్ కో కన్వీనర్లు  కనితి రాముడు ఎండి జానీ పాషాలు  పాల్గొని మాట్లాడుతూ గ్రామసభలు,రేషన్ కార్డులు పంపిణీ,ఇందిరమ్మ ఇండ్ల మంజూరు అంటూ దరకాస్తులు తీసుకుంటూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తోందని అన్నారు.  ఇప్పటికే ప్రభుత్వ పథకాల కోసం  4 పర్యాయాలు దరఖాస్తులు పెట్టించి,సర్వేలు చేసి ప్రజలను తిప్పుకుంటున్నారని ఇదంతా స్థానిక సంస్థల్లో గెలుపొందే%శీ% దుకే అన్న విషయం ప్రజలు గ్రహించారని స్థానిక సంస్థల ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. ఇటీవల జరిగిన గ్రామ సభలను  పోలీస్ పహారా మధ్య  జరపడంతోనే ప్రజల నుండి ప్రభుత్వంపై వ్యతిరేకత మొదలైంది అన్న విషయం అర్థమైందని   తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ రేసు లక్ష్మి ,పార్టీ నాయకులు బొల్లి  వెంకట్రావు  కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐక్యత చాటుదాం.. ఇళ్ల స్థలాలను  సాదిద్దాం..

- **అంబేద్కర్ కి వినతి పత్రం ఇద్దాం**

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం జర్నలిస్టుల చిరకాల కోరిక అయిన ఇళ్ల స్థలాల సాధన కోసం ముందడుగు వేయాలని సమస్యల పరిష్కారానికి పూనుకోవాలని మూడు యూనియన్ల ఉమ్మడి సమావేశం ఏకగ్రీవంగా నిర్ణయించింది. ఖమ్మం నగరంలో శుక్రవారం టిఎన్జీవో స్ ఫంక్షన్ హాల్ లో జరిగిన మూడు యునియన్లు,  హౌజింగ్ సొసైటి సమావేశంలో ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఇళ్ల స్థలాల సాధనలో భాగంగా ఒకవైపు లాబీయింగ్ ప్రక్రియను కొనసాగిస్తూనే మరొకవైపు జర్నలిస్టుల ఆవేదనను ప్రపంచానికి తెలియ చెప్పాలని అభిప్రాయపడింది. మూడు యూనియన్ల సమావేశంలో విస్తృతమైన అభిప్రాయాలు వ్యక్తమైన నేపథ్యంలో జనవరి 26 న  భారత గణతంత్ర దినోత్సవ స్ఫూర్తిని అంది పుచ్చుకుని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కి వినతి పత్రం ఇవ్వాలని జాయింట్ యాక్షన్ కమిటీ తీర్మానించింది.



ఇందులో భాగంగా ఇళ్ల స్థలాలు కోరుకునే ప్రతి జర్నలిస్టు సోదరుడు జనవరి 26 ఆదివారం ఉదయం 11 గంటలకు జిల్లా పరిషత్ సెంటర్లో గల అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకోవాలని పిలుపునిచ్చింది. అంబేద్కర్ కి మన న్యాయమైన డిమాండ్ ని తెలియజెప్పి ఇళ్ల సాధనల కొరకు ప్రభుత్వాన్ని అధికారులను కదిలించి త్వరితగతిన మన సమస్యను పరిష్కరించే గొప్ప మనసును ఇవ్వాలని అంబేద్కర్ గారిని కోరబోతున్నాం అని సమావేశం పేర్కొంది. తదుపరి దశలవారీగా జాయింట్ యాక్షన్ కమిటీ నిర్ణయించే కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లి ఇంటి స్థలాన్ని సాధించుకుందామని తెలియజేసింది. జనవరి 26 ఉదయం 11 గంటలకు జిల్లా పరిషత్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహం దగ్గరకు ప్రతి జర్నలిస్టు సోదరులు తన వంతుగా తరలిరావడంతో పాటు మిగతా వారందరినీ ఐక్యం చేసి పెద్ద ఎత్తున హాజరు కావలసిందిగా పిలుపునిచ్చింది.  టి యు డబ్ల్యు జే  (ఐ జే యు) జిల్లా అధ్యక్షులు  వనం వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో టి.యు.డబ్ల్యూ.జే. (టి జే ఎఫ్) ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, టి యు డబ్ల్యు జే  ఐ జే యు రాష్ట్ర నాయకులు మాటేటి వేణుగోపాల్ , నర్వనేని వెంకట్రావు , నలజాల  వెంకట్రావు, ఫెడరేషన్ నాయకులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు,  హౌజింగ్ సొసైటి అధ్యక్షుడు కనకం సైదులు, సొసైటి ప్రధాన కార్యదర్శి బొల్లం శ్రీనివాస్, ట్రెజరర్ సాంబశివరావు,  సీనియర్ జర్నలిస్టులు మైసా పాపారావు, ప్రశాంత్ రెడ్డి, శెట్టి రజినీ కాంత్, మనుకొండ రవి కిరణ్, పసునూరి మహేందర్, వంగూరి ఈశ్వరి, సత్యనారాయణ, కొరకొప్పుల రాంబాబు, మేడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వందరోజుల పనితో సంబంధం లేకుండా వ్యవసాయ కూలీలందరకి  ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తింప చేయాలి



**దుమ్ముగూడెం  కెరటం న్యూస్ ప్రతినిధి**

వందరోజుల పథకం పనితో సంబంధం లేకుండా భూమిలేని వ్యవసాయ కార్మికులందరికీ  ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తింపచేయాలని అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించాలని సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోల్లి సత్యనారాయణ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని  డిమాండ్చేశారు. ఈ మేరకు శుక్రవారం తూరుబాక గ్రామ పంచాయతీ కార్యదర్శి కి వినతిపత్రం అందజేశారు.  సొంత  ఇంటి స్థలం లేని పేదలందరికీ స్థలం ఇచ్చి డబల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించాలని, గత ప్రభుత్వ హయాంలో   అసంపూర్తిగా నిర్మించి ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇళ్లను పూర్తిగా నిర్మించి  అర్హులైన పేదలకు ఇవ్వాల అన్నారు. గ్రామ సభలలో ప్రజల వద్ద నుండి హడావుడిగా అధికారులు దరఖాస్తులు తీసుకుంటున్నా వాడికి తిరుగు రసీదు ఇవ్వడం గాని జవాబుదారీతనంగా ఉండడం గానీ లేకపోవడంతో  గందరగోళం నెలకొందని  ఈ విషయంలో ప్రభుత్వం ప్రజలకు జాబుదారితనంగా ఉండేలా  చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ తూరుబాక శాఖ కార్యదర్శి బిల్లా ముత్యాలరావు, మల్లారెడ్డి, నక్క సత్యనారాయణ, పోతురాజు, రేవతి పాల్గొన్నారు.

# సిపిఎం రాష్ట్ర బహిరంగ సభను జయప్రదం చేయండి

**ఖమ్మం త్రీ టౌన్, కెరటం న్యూస్**

నేడు సంగారెడ్డిలో జరిగే సిపిఎం రాష్ట్ర మహాసభల సందర్భంగా బహిరంగ సభను జయప్రదం చేయండి. ఖమ్మం త్రీ టౌన్ 30 డివిజన్లో విస్తృతంగా రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ ఇంటింటికి సిపిఎం అనే కార్యక్రమంలో కరపత్రాలు పంచుతూ ఈ సందర్భంగా సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాట్లాడుతూ  కొత్తగా రేషన్ కార్డులకు రేషన్ కార్డులో పేర్లు చేర్పులు మార్పులకు ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తులు తీసుకోవడానికి ఖమ్మం మున్సిపాలిటీలో కౌంటర్‌ను ఏర్పాటు చేయాలి అని సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా



శ్రీనివాసరావు అన్నారు.  ప్రజలందరూ కూడా అప్రమత్తంగా ఉండి ఈ దేశాన్ని ముందుకు తీసుకెళ్లాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఖమ్మం డివిజన్ నాయకులు షేక్ హిమామ్, సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ నాయకులు యర్రా నగేష్, బిల్లింగ్ వర్కర్స్ నాయకులు వేముల రమణ, రంగు హనుమంతచారి, సారంగి పాపారావు, సుగ్గల హనుమంతరావు, షేక్ మదర్, జంగం నగేష్, పెద్దోజు ఉపేంద్ర చారి, తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్లలో పనులు చేసుకునే వారికి మాత్రం పేరు రాలేదు...

- **కాని ఇంటి యజమానులకు మాత్రం లిస్ట్ లో పేరు వచ్చింది**





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఇందిరమ్మ కమిటీ వాళ్ళు బీఆర్ఎస్ పార్టీపై ని మినహాయించి, కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ, టీడీపి పార్టీలు కలిసి కమిటీలు వేశారని, ఆ కమిటీ వాళ్ళు కూడా ధర్నా లు చేస్తామని చెప్తున్నారు, కొన్ని చోట్ల ఇందిరమ్మ కమీటి వాళ్లే కొట్టుకున్న సందర్భాలు ఉన్నాయి. గ్రామ సభలను వ్యతిరేకిద్ధమంటే మేమే ఘర్షణలకు బాధ్యులం అంటారని వ్యతిరేకించడం లేదు, ప్రజలే స్వచ్ఛందంగా గ్రామ సభల్లో తిరగబడ్డారు ఘర్షణ లు వెనక బి ఆర్ ఎస్ ఉందని చెప్పడం అవివేకం కాంగ్రెస్ పార్టీ దగుర్భాజి సర్వేల వలన ఘర్షణలు చెలరేగుతున్నాయి, మీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కూడ మీ సర్వే నీ వ్యతిరేకిస్తున్నారు, దరఖాస్తు దారుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు వారికి దరఖాస్తు తీసుకున్నట్లు ఎటువంటి రశీదు కూడా ఇవ్వడం లేదు, ఖమ్మం లో ప్రభుత్వ పెన్షన్ లు తీసుకునే వారికి కూడ లిస్ట్ లో పేర్లు వచ్చాయి, ఇక రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాలేరు లో పర్యటించినప్పుడు ఇది నిరంతర ప్రక్రియ లిస్ట్ లో పేరు రాని వారు దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు, అస్సలు పేదోడు మాత్రం లిస్ట్ లో పేరు రాదు ప్రభుత్వ ఉద్యోగస్తులకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, ప్రభుత్వ పెన్షన్ లు తీసుకునే వారికి మాత్రం లిస్ట్ లో పేరు వస్తుంది, మేము ఏ ఒక్కరినీ రెచ్చగొట్టడం లేదు, ఏ మంత్రి, ఎంఎల్ఏ లు గ్రామ సభల్లో కూర్చొన్నారా! బీఆర్ఎస్కు డిపాజిట్ లు కూడా దక్కవు అంటున్నారు, నీకు నిజంగా చేతనైతే నువ్వు రాజీనామా చేసి ఎన్నికలకు రా మా కందాళ ఉపేందర్ రెడ్డి పై పోటీ చెయ్ నీకు డిపాజిట్ కూడా రాదు. బి ఆర్ ఎస్ పై అవాకులు చవాకులు పేలుతున్నారు.. ప్రతి గ్రామ సభ దగ్గర పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు పోలీసుల బందోబస్తు లేకుంటే ప్రజలు మిమ్మల్ని కొడతారని భయమా, పోలీసులను పెట్టీ గ్రామ సభలు పెట్టే పరిస్థితికి వచ్చింది, కాంగ్రెస్ పార్టీని బిఆర్ఎస్ పార్టీ విడిచి పెట్టదని, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, భరోసా లో ఎవరికైతే అన్యాయం జరిగిందో వారికి బీఆర్ఎస్ పార్టీ అండగా నిలబడుతుంది.

# ఎంపీ వద్దిరాజు పుట్టినరోజు వేడుకలు

**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పుట్టినరోజు వేడుకలు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, సన్నిహితులు, శ్రేయోభిలాషులు, అనుచరులు, అభిమానుల కోలాహలం, టపాకాయల మోత, నినాదాల మధ్య ఘనంగా మొదలయ్యాయి. గురువారం అర్ధరాత్రి దాటాక శుక్రవారం తెల్లవారు జామున హైదరాబాద్ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని ఎంపీ రవిచంద్ర నివాసం బంధుమిత్రులు, ఆప్తులు, సన్నిహితులు, అభిమానగణంతో నిండిపోయి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి.ఎంపీ రవిచంద్రను మాజీ ఎంపీ మాలోతు కవిత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం భీమిలి ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు, తెలంగాణ జల వనరుల అభివృద్ధి సంస్థ మాజీ ఛైర్మన్ వీరమళ్ల ప్రకాష్, హైదరాబాద్ మహానగర మాజీ మేయర్ బొంతు రాంమోహన్, మున్నూరుకాపు సంఘం అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ సర్దార్ పుటం పురుషోత్తమ రావులు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రముఖ గాయకులు చల్లగాలి వెంకటరాజు స్వాగత వచనాలు, గేయాలు, పద్యాలతో ఎంపీ రవిచంద్ర పుట్టినరోజు వేడుకలు ఘనంగా మొదలయ్యాయి. ఎమ్మెల్యే గంటా ఎంపీ రవిచంద్రకు పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు చెప్పారు. అలాగే, శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన భీమిలి ఎమ్మెల్యే శ్రీనివాస్ రావును ఎంపీ రవిచంద్ర, సన్నిహితులు



మరికల్ పోత సుధీర్ కుమార్,పడాల భిక్షపతి, ఆకుల రజిత్, చెరుకూరి శేషగిరిరావు,ఊసా రఘు, తెల్లా మురళీధర్ తదితర ప్రముఖులు శాలువాతో సత్కరించారు.ఆ తర్వాత సర్దార్ పుటం పురుషోత్తమ రావు పుణ్య దంపతులు ఎంపీ రవిచంద్ర-విజయలక్ష్మీలను గజమాల, శాలువాతో సత్కరించి కేక్ కట్ చేయించారు. పురుషోత్తమ రావు తాను రాసి ఫ్రేమ్ కట్టించిన సన్మాన పత్రాన్ని బహుకరించారు, ఈ సందర్భంగా ఆయన వెంట తోట రాజు,అనంతుల నవీన్, చక్రం నాగరాజు, మామిడి అశోక్,పుంజారి త్రినాథ్ పటేల్, విజయేందర్,అనికేత్, మహిళా పరస్పర సహకార సంఘం ప్రముఖులు అరుణక్క, అన్నపూర్ణ,శారద, శశికళ,కీర్తన, మంజుల తదితరులు ఉన్నారు. ప్రముఖ వ్యాపారవేత్త బొల్లం లక్ష్మణ్ పెద్ద ఎత్తున టపాకాయలు కాల్చి గజమాల వేసి శాలువాతో సత్కరించి, ఎంపీ వద్దిరాజు చేత కేక్ కట్ చేయించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.యువ నాయకులు బండి సంజీవ్,వనమాల ప్రవీణ్, జెన్నాయికోడే జగన్మోహన్,



చింతపండు మహేందర్, శ్రీకాంత్ రెడ్డి,యాదా క్రాంతి,బండారి అనిల్,దాసరి రాహుల్ నాయుడు, యుధిష్టర్ తదితరులు పెద్ద సంఖ్యలో తమ అనుచరులతో కలిసి వచ్చి ఎంపీ రవిచంద్రకు పుష్పగుచ్ఛాలిచ్చి గజమాలలతో సత్కరించి, కేక్ కట్ చేయించి హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పారు.ఎంపీ వద్దిరాజు జన్మదినం సందర్భంగా చిరకాల అభిమానులు సూర్య విష్ణు, వెంకట్ గౌడ్ లు భారీ బెలూన్ ను ఎగురవేశారు.తిరుపతికి చెందిన జనార్ధన్ రెడ్డి ఎంపీ వద్దిరాజు-విజయలక్ష్మీ పుణ్య దంపతులకు శ్రీవెంకటేశ్వర స్వామి శంఖుచక్రం,లడ్డు అందజేసి శుభాకాంక్షలు చెప్పారు. ప్రముఖ పాత్రికేయులు గోపాల బాలరాజు,మాలి కరుణాకర్, ఉపేందర్ నాయక్ తదితరులు ఎంపీ వద్దిరాజును శాలువాతో సత్కరించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. ఎంపీ రవిచంద్ర తన కుమారుడు నిఖిల్ చంద్ర, చెల్లెలు-బావ శీలం లక్ష్మీ- సత్యనారాయణ, కుటుంబ సభ్యులతో కలిసి కేక్ కట్ చేశారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బొమ్మెర రాంమూర్తి,ముద్దు సికిందర్ రెడ్డి, గంధం నాగేశ్వరరావు,బొలుగొడ్డు శ్రీనివాస్, ఎంపీ రవిచంద్ర సన్నిహితులు, అనుచరులు వేల్పుల శ్రీనివాస్,ఉప్పు రవీందర్,యాకూబ్ రెడ్డి, జిల్లపల్లి ఉపేందర్,జెన్నాయికోడే చంద్రశేఖర్,మధు, నరేందర్, రాజశేఖర్, వేణు కుమార్,ఈ సందర్భంగా టపాకాయల మోత, నినాదాలతో ఎమ్మెల్యే కాలనీ హోరెత్తింది.దేశవిదేశాల నుంచి పలువురు బంధుమిత్రులు, ప్రముఖులు ఫోన్ ద్వారా, కార్యాలయ సిబ్బంది ఎంపీ రవిచంద్రకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీ వద్దిరాజు పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే కాలనీలోని ఆయన నివాసం విద్యుత్ దీపాలతో వెలిగిపోయింది, శుభాకాంక్షలు తెలుపుతూ అభిమానులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలతో పరిసరాలు నిండిపోయాయి."హ్యాపీ బర్త్ డే టు వృద్ధి రాజు రవన్న", "జిందాబాద్ జిందాబాద్ రవన్న జిందాబాద్","లాంగ్ లివ్ లాంగ్ లివ్ రవిచంద్రన్న లాంగ్ లివ్","జై మున్నూరుకాపు జై జై మున్నూరు కాపు","కాపుల ఐక్యత వర్ధిల్లాలి వర్ధిల్లాలి" అంటూ యువత పెద్ద పెట్టున నినాదాలిచ్చారు.అలాగే, ఖమ్మం బురహాన్ పురంలోని ఎంపీ వద్దిరాజు క్యాంప్ కార్యాలయంలో గురువారం అర్ధరాత్రి చిరకాల అభిమానులు రాపర్తి రాజా,సుంకర చిరంజీవి,నానబాల హరీష్, గౌరీశెట్టి వినోద్, కార్తీక్, జగదీష్ తదితరుల ఆధ్వర్యాన యువకులు కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను ప్రారంభించారు.



# టాలెంట్ టెస్ట్ సద్వినియోగం చేసుకోండి

- **జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖరశర్మ**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ ఫిబ్రవరిలో నిర్వహిస్తున్న ప్రతిభాపాటవ పరీక్షను సద్వినియోగం చేసుకోవాలనిజిల్లా విద్యాశాఖాధికారి ఇ. సోమశేఖరశర్మ కోరారు.శుక్రవారం సాయంత్రం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో10 వ తరగతి విద్యార్థులకు ప్రతిభా పాటవ పరీక్ష 2025 పోస్టర్ను జిల్లా విద్యాశాఖాదికారి ఆవిష్కరించి మాట్లాడారు.జిల్లాలోని అన్ని మండలాల్లో ఫిబ్రవరి 11న మండల స్థాయి పరీక్ష, జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్ జిల్లా సైన్స్ మ్యూజియం లోఫిబ్రవరి 16 ఆదివారం నిర్వహిస్తారని, దానికి మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు సహకరించాలని సోమశేఖరశర్మ కోరారు. కార్యక్రమంలో పరిశ పుల్లయ్య, ఎ. యం. ఓ. కె. రవికుమార్, సి. యం. ఓ. వై రాజశేఖర్, డి.సి.ఇ.బి. కార్యదర్శి నారాయణ, పర్యవేక్షకులు చావా శ్రీనివాసరావు, ఎస్. జి. పి. ఎ. టి. జిల్లా ఆర్థిక కార్యదర్శి కనపర్తి వెంకటేశ్వర్లుపాల్గొన్నారు.